బూర్ల వేంకటేశ్వర్లు కవిత్వం

# బాయి గిర్క మీద ఊరవిశ్క



# బాయి గిర్క మీద ఊర విశ్క

వచన కవిత్వం

**బూర్ల వేంకటేశ్వర్లు**

ప్రచురణ :

**సాహితీ సోపతి**

కరీంనగర్, తెలంగాణ

BAAYI GIRKA MEEDA OORAVISHKA

Telugu Poetry

**By**

**BoorlaVenkateshwarlu**


First Edition : **September, 2015**

Price : **Rs.100/-**

**Cover Design:**
Annavaram Srinivas

***<u>Copies Available at :</u>***

B.Santosha
H.No: 2-10-1524/10,
Flat No:403,
Venkateshwara Towers
Jtothi Nagar
Po&Mon & Dist. Karimnagar
Telangana
Cell : 9491598040

Printed at : Karshak printers Hyderabad

Published by : **Sahiti Sopathi**
Flat No. 406, Maruthi Heavens
Bhagathnagar, Karimnagar - 505001
Cell : 9440763479

# కవితాక్రమం


1. ఒలికే పన్నీరూ.... ఉబికే కన్నీరూ..... 1
2. నేను తెలంగాణను 4
3. జ్ఞానోదయం 7
4. జై పెట్టుబడిదార్..... 9
5. ఎన్నీల ముచ్చట్లు 13
6. కోర్ట్ చౌరస్తా అను ప్రేయసికి 15
7. బాయి గిర్క మీద ఊర విశ్క 17
8. అక్కచెర్వు 18
9. బంగారు కల 20
10. గుండె తడి 21
11. లేడీ కండక్టర్ 23
12. మందార పూలు 26
13. నవనీతం 27
14. పల్లెతల్లి 29
15. పన్నెండు మెట్ల కిన్నరుడు 31
16. పెద్ద బద్రవ్వ 33
17. పూల సింగిడి 38
18. రా! రా! మన్మథా! 40
19. రికార్డులు 42
20. పునాది రాళ్ళు 44
21. వరిచేను కంటి కాటుక 45
22. పబ్బతి 46
23. నాగుంబాము 49
24. లడీల పోరు 51
25. కట్టెల రాజయ్య 53
26. కైత్వ సవారి 55
27. ఇటుక బట్టీ కార్మికులం 57

| | | |
|---|---|---|
| 28. | గెలుపు | 59 |
| 29. | దారిదీపం | 60 |
| 30. | చిత్తారి ఎన్నీల | 62 |
| 31. | బర్రె | 64 |
| 32. | అలిశెట్టి ప్రభాకర్ | 66 |
| 33. | ఆకలి | 67 |
| 34. | ఐదేళ్ళచూపు | 69 |
| 35. | చీపురు | 71 |
| 36. | అవుగని | 73 |
| 37. | జయం | 74 |
| 38. | రాత్రి సూరీడు | 76 |
| 39. | 10/10 | 77 |
| 40. | అక్షరాలు | 78 |
| 41. | అమృత సంజీవనీ విద్య | 80 |
| 42. | అతడూ ఆమె | 82 |
| 43. | చిరునామా | 84 |
| 44. | ముద్దులూ కౌగిళ్ళూ | 86 |
| 45. | నీళ్ళల్లో గాలిపటాలు | 87 |
| 46. | నేలా... నీరూ... నేనూ... | 88 |
| 47. | నెలరాజు కొన్ని చేపల కథ | 89 |
| 48. | అనంత చైతన్యం | 91 |
| 49. | స్నేహ దీపం | 92 |
| 50. | తయారు చేయలేమవి | 93 |
| 51. | వాళ్ళు | 95 |
| 52. | మేజర్ డిక్లరేషన్ | 97 |
| 53. | విజయం తొవ్వ | 99 |
| 54. | జులుస్ | 100 |
| 55. | రేపు | 102 |

# ఒలికే పన్నీరూ....ఉబికే కన్నీరూ....

రాణీ రుద్రమ్మ యుద్ధపు గుఱ్ఱం ఒకటి
దేవగిరి ఎక్స్‌ప్రెస్ అవతారం ఎత్తినట్టు
రెండు పట్టాల నడుమ
గతి తప్పని డెక్కల చప్పుడు
ముంబైనగరం దాకా సరసరా పాకి పోతుంటది

రాతి అంత:పుర సోయగాలకు మత్తెక్కినట్టు
ఛత్రపతి శివాజి టెర్మినస్ దగ్గర
మెలమెల్లగా పరుగు ఆగిపోతది

ముంబై చుట్టూతా కొంగు పరిచిన అరేబియా
అరే భయ్యా! నన్ను చూసిపొమ్మంటది

రాజ్యాంగం పురుడుపోసుకున్న
అంబేద్కర్ రాజగృహం
రాకపోకల అనుమతి లేక
బుద్ధునిలా ధ్యానంలో మునిగి ఉంటది
చైత్య స్థలి మీద చెక్కిన
నాలుగు సింహాల ధ్వజస్తంభం
భవిష్యత్తును స్వారీ చేసే బహుజనులకు
దీపస్తంభమై కనవడుతది

రోడ్డంతా పరుచుకున్న పచ్చదనం ఛాయ
మనుసుకు కొద్దిగ ఊపిరిపోస్తది
మంగళ్దాస్ మార్కెట్ దగ్గర వడపావు బన్ను
పుదీనా వాసనల్తోని నాలుకను ఊరిస్తది

వొయ్యారంగా పాదాల్ని తాకిన జుహూ
జుంజుంమ్మని రారమ్మని గుండెలమీదికి  ఇగ్గుకుంటది

దాదర్ రైల్వే స్టేషన్లో
జనం అలలు అలలుగా ఉప్పొంగుతుంటే
అరేబియాకన్నా
జనసముద్రమే అందంగా ఉంటది

సీలింక్ మీద అబ్బురంగా, ఎత్తైన ఉయ్యాల దారిల
కారు జయ్యని జారిపోతది
పక్కకు గనుక తిరిగి చూస్తిమా!
నూరు అంతస్తుల బిల్డింగుల పక్కన
తాటిచెట్ల తోపులో ఝోపడ్ పట్టీల వరుసలు
కండ్లల్ల నీళ్ళు నింపుతయ్

ఇండియాగేట్ వాకిట్ల
యూనిసెఫ్ టీషర్ట్ వేసుకున్న బాలుడు
రోడ్డుకు అడ్డంగా పండుకొని బిచ్చమెత్తుకుంటడు
అటు హోటల్ తాజ్ దగ్గర
ఆకలి రంగుల్ని అనుభవిస్తున్న ఛాయాచిత్ర  గ్రాహకుడు
ఒక్కఫోటో దిగుమని వెంటపడుతడు
పావురాల రెక్కలు ఒక్కసారిగా టపాటపా కొట్టుకున్నప్పుడు
కసబ్ కసాయితనం యాదికచ్చి
కంటిలో ముళ్ళు కసుక్కున కుచ్చుకుంటది

వర్లీల
అలాయ్ బలాయ్ తీసుకున్న శాలోళ్ళు
బతుకు పోగులు ఒక్కొక్కటీ విప్పి చెప్తరు
ముంబై నగరానికి రాళ్ళెత్తిన

కూలీలెవ్వరో, బంగ్లాలు కట్టిన మేస్త్రీలెవ్వరో వింటే
రొమ్ము ఎగపోస్తది
వలసపోయిన పేదరికం, మిల్లులు మూతపడ్డ జ్ఞాపకాల గాథలకు
రోమాలు నిక్కపొడుసుకుంటయ్

అంబేద్కర్ ఇంటికి అరువై అడుగుల దూరంల
బ్రిడ్జీ కింద, చుట్టు ముట్టిన చెత్త నడుమ
పసి పిలగానికి తల్లి పాలిచ్చే దృశ్యం
గుండె సముద్రమ్మీద అంటుకున్న
చమురుబావై మండుతది.

కామాటిపురా ఆకలి సదనాల్లో
గడ్డకట్టుకపోయిన దేహాలపొయ్యిల్లో
మంట రాజేసే మగానుభావుల
మొఖాల మీద కాండ్రించి ఉమ్మెయ్యాలనిపిస్తది

ముంబైకర్ ల శ్రమసౌజన్యాన్ని
క్షణాలతో పోటీ పడి గిన్నిస్ కెక్కించిన
డబ్బావాలాల సైకిల్ బెల్లుమోత
పెళ్ళాం ఎదురు చూపులను గుర్తు జేసి
గుండెచిలుకను గూట్లెకు పంపిస్తది

(ముంబై యాత్ర కవితా కథనం)

# నేను తెలంగాణను

నేను తెలంగాణను
ఆదిమ కాలపు బృహత్కథను
తొట్ట తొలి గాథా సప్తశతిని
క్రీస్తుపూర్వ శాతవాహన తేజస్సును
అన్యమార్గాన్ని కాలదన్నిన
పాల్కురికి దేశీ బాటను
కళకు రాజరికాన్ని తలదన్నిన
సమ్మక్క సారక్కల వీరరసాన్ని
సర్వాయి పాపన్న సాహసమై
గోల్కొండ మీద ఎగరేసిన జెండాను

బందగీ త్యాగాన్ని నేను
చాకలి ఐలమ్మ తెగువను నేను
జమీందార్ల కంట కారం గొట్టిన ప్రజను నేను
జల్ జంగల్ జమీన్ కోసం ఎక్కుపెట్టిన విల్లును నేను
భైరాన్ పల్లి సామూహిక హత్యాకాండను నేను
మూకుమ్మడిగా బలియైన ఇంద్రవెల్లిని నేను
గిరాయిపల్లెలో అమరమైన
అడివి పువ్వును నేను

దాశరథి అగ్నిధారను
కాళోజీ నా గొడవను
వట్టికోట ప్రజల మనిషిని
కలాన్ని కవాతు చేయించినషోయబుల్లాను నేను
అశ్వాన్ని ఆరడుగులు దూకించిన తుర్రేబాజ్ ఖాన్ ను నేను
సురవరం పేల్చిన గోల్కొండ ఫిరంగిని నేను
ప్రపంచం గొంతును పలికించి

ప్లాబో నెరూడా పాటను నేను

నేను తెలంగాణను
రజాకార్ కర్కశాన్నిపంటిబిగువున భ'రించిన
అమాయక బతుకమ్మను
దొరల చెప్పుకింద నలిగిన
ఆడబాపల వెట్టి చాకిరిని
అణచివేతకు ఎదురొడ్డి
ఎర్రజెండానెత్తిన సాయుధ పోరాటాన్ని
దండుకట్టి నడిచిన జగిత్యాల జైత్రయాత్రను
అరవై తొమ్మిదిలో అమరులైన
మూడువందల అరవై తొమ్మిది వీరుల పవిత్రాత్మను

కళ్ళముందే తూటాలను పేల్చుకున్న
కిష్టయ్య ఛిద్రపు మెదడును
నిలువెత్తు అగ్గిమంటై కాలిపోయిన
శ్రీకాంతాచారి నల్లతోలును
అసెంబ్లీ గేటునంటిన
వేణుగోపాల్ రెడ్డి ఆత్మఘోషను
పార్లమెంట్ కే ఉరివేసి ప్రాణం వదిలిన
ఇషాన్ రెడ్డి కలవరింతను
వేయిమంది అమరుల స్వప్నవీణను నేను

తెలంగాణ ఎప్పుడిస్తవని నిలబెట్టిన
అసామాన్య ఫణికర మల్లయ్యను
రహీమున్నీసా లేపి బుద్ధి చెప్పిన చెప్పును
విగ్రహాన్ని విరగ్గొట్టిన అవసరమైన ఆవేశాన్ని
మానుకోటన విసిరిన కంకర రాయిని
పాలక పీఠాల కదిలించిన
సకలజనుల సమ్మె శ్వాసను

పార్లమెంట్ సాక్షిగా భంగపడ్డ డిసెంబర్ తొమ్మిది నేను

విముక్తి పోరుకు సమిధలైన
అమరవీరుల ఆత్మగౌరవ నినాదాన్ని
స్వేచ్ఛ కోసం ఆకాశాన్ని బద్దలు కొట్టిన ఉక్కు పిడికిలిని
అగ్నినుండి పునరుత్థాన మౌతున్న అహింసా కరవాలాన్ని

నేను తెలంగాణను
అస్తిత్వ పోరాటాలకు స్ఫూర్తినిచ్చే
ఎర్రెర్రని పొద్దును
నేను తెలంగాణను
వేలవీరుల నెత్తుటి నుండి వికసించి
కోటి ఆశల్ని పువ్వులుగా పేర్చి
సగర్వంగా నిలబడ్డ పెద్ద బతుకమ్మను

# జ్ఞానోదయం

జోడించిన విత్తనం చేతుల్లోంచి
రెండు ఆకుల్నీ
సునాయసంగా
కిరణాల దారాలతో పైకి లాగుతున్న సూర్యుడు

ముడుచుకున్న
కొమ్మ గుప్పిటిని
మెజీషియన్ లా ఊపీ ఊపీ
పూల గుత్తుల్ని ప్రదర్శిస్తున్న
కొత్త ఉదయపు గాలి

కృష్ణశాస్త్రి పాటలందుకొన్న భావకవుల్లా
వసంతానికి దిష్టి పూసలు కడుతూ
రాత్రిలోంచి రాలిపడ్డ గండు తుమ్మెదలు

ఏమందం ఏమందమ్మని
గొంతు ముడి విప్పి
అడివికి పాటల చీరల్ని చుడుతున్న నల్ల కోయిలలు

నిజంగా
ఇప్పుడు నేను
జ్ఞానోదయం కోసం తిరిగీ తిరిగీ
వసంతం తోటలో కళ్ళుమూసుకున్న
శుద్ధోదన కుమారుణ్ణి
తరతరాల
కులాల అంతరాల దొంతరల్ని
తెల్ల పువ్వులుగా విప్పి

చేదు పాఠం చెప్తున్న వేపచెట్టు
నా బోధి వృక్షం

ఒక్కమొదలే
గుంపులు గుంపులుగా ఎదిగిన
సామ్యవాద ప్రతీక
తీపి చెఱకుగడ
నా కొత్త నిచ్చెన
కొండెత్తు కేంద్రీకృతమైన సంపద
చూస్తున్న చేతులకు
వేల మామిడి పిందెలై అందాలన్నది
నేనాశిస్తున్న పుల్లటి సహకారం
నిత్యం
కళ్ళ ఖగోళాల్ని చుట్టుముట్టే
దరిద్ర తుపానుల్నుంచి
సామాన్యుల్ని ఉప్పునీటి సముద్రాల్ని దాటించాలన్నది
నా పడవ సత్యాగ్రహం
ప్రజాస్వామ్యం తోటలో
నెమళ్ళకు తూటాలు దించి
నిమిషం మౌనమయ్యే కుట్రల్ని రాపాడించి
ఎగిసే మంటల ధిక్కార కారం
నా అలంకారం
కొత్త కొత్త చిగుర్లై
ఎప్పుడు నాలుక మీదికెక్కినా
ఎదిగీ ఎదగని పలుకుల వ్యంగ్యం
నా మాటల వగరు పొగరు
ఇప్పుడు
నా రెండు కిటికీల తలుపులు తెరిస్తే
నా ఎదురుగా బుద్ధుని శిష్యులు.
28/03/2014

## జై పెట్టుబడిదార్......

బాబూ రండి!
నాడు మేమూ మా ప్రజలు పిచ్చిలేసి
స్వాతంత్ర పోరాటాలు చేసినం
దయతో మీరు రండి!
మా ప్రభుత్వ సంస్థల వీపుల మీద
ఆకుపచ్చ దారులు పరిచి స్వాగతిస్తున్నాం
మా దేశప్రజల పేదరికం సాక్షిగా
షాంపేన్ లు పొంగించి సలాం కొడుతున్నాం రండి
చిన్నాచితకా చిల్లర కొట్టులనుండి
బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల వరకు
99 శాతం ఎఫ్ డీ ఐ లకు అనుమతినిస్తాం
నూరు శాతం లాభాలకు గ్యారంటీ ఇస్తాం రండి
మేం బలి చక్రవర్తులమవుతాం
మీ పవిత్ర పాదాల్ని మోపండి!

అయ్యా!
నాడు మా చేనేతల రెక్కలు విరిచాయని
విదేశీ వస్తు బహిష్కరణ చేసినం
స్వదేశీ ఉద్యమాలు చేసి ఇంటింటా రాట్నాలు వడికినం
ఇప్పుడు మీరు
పాన్ అమెరికాలుగా పీటర్ ఇంగ్లండ్ లుగా
పోలో జాకీలుగా
మా నడిగడ్డమీద విలాసంగా అడుగు పెడితే
మా దర్జీల అంగిలాగులను
కుట్టుడు బనీన్లు చెడ్డీలను ఊడదీసి
దర్జాగా బరివాత నిలవెట్టినం
అస్థిపంజరాల్లాంటి వాళ్ళ అస్తిత్వాన్ని చూసి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bayi+Girka+Meeda+Ooraviska**

* * *